కాంగ్రెస్ కల్లబొల్లి మాటలను

ప్రజలు నమ్మేస్థితిలో లేరు

- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- పార్టీలో చేరిన యువకులు
- గ్రామాల్లో జోరుగా గులాబీ శ్రేణుల ప్రచారం

అచ్చంపేటటౌన్ : ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు

అచ్చంపేటటౌన్/అచ్చంపేటరూరల్, మే 10 : కాంగ్రెస్ కల్లిబొల్లి మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు అన్నారు. అచ్చంపేట మండలం చౌటపల్లిలో ఎంపీ ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు, రైతులకు, నిరుద్యోగ యువతకు అన్యాయం చేశారని అయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఏనాడు రైతుబంధు, రైతు రుణమాఫీ ఆపలేదని, ప్రస్తుతం అవి అమలు చేయడానికి హరిగోసలు పడుతున్నారని చెప్పారు. ఈనెల 13వ తేదీ ఎంపీ ఎన్నికలలో బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమారుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ విధానాలు నచ్చక గ్రామంలోని 15 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అదేవిధంగా పట్టణంలోని పలు మసీదులను శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సందర్శించి ముస్లింలను ఆత్మీయంగా పలకరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

కోడేరు మండలంలో..

కోడేరు, మే 10: మండల కేంద్రంతో పాటు నాగులపల్లితండా తదితర గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలను ఓడించి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, కోడేరు గ్రామ బీఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీశైలం, వెంకటస్వామి, ఆర్‌కే సహాయనిధి సంస్థ ప్రతినిధులు రామకృష్ణ, వెంకటేశ్, రాజు, రమేశ్, బాలరాజు, యాపచెట్టు లాలు, యూత్ సభ్యులు లక్ష్మీకాంత్, వై.రాముడు, సాయిబాబు పాల్గొన్నారు.

కొల్లాపూర్ మండలంలో..

కొల్లాపూర్ రూరల్, మే 10 : మండల వ్యాప్తంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం విస్తృత ప్రచారం చేశారు. సింగోటంలో యువకులు పార్టీలకతీతంగా ఇంటింటి ప్రచారంతోపాటు ఉపాధి కూలీలు, పొలాల వద్ద పని చేసే రైతులు, కూలీలను కలిసి ఆర్ఎస్‌పీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బిజినేపల్లి మండలంలో..

బిజినేపల్లి, మే 10 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీ తో గెలిపించాలని ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ ఓటర్లను కోరారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మండలంలోని ఆయా గ్రా మాల్లో ఆర్ఎస్‌పీ గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆర్ఎస్‌సీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, మల్లికార్జున్, శ్రీను, తిరుపతిరెడ్డి, నాగరాజు, శివ పాల్గొన్నారు.

వెల్దండ మండలంలో..

వెల్దండ, మే 10: మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ విజితాఆనంద్‌రెడ్డి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉపాధిహామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటేసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, భాస్కర్‌రావు, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్, చంద్రమోహన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ హైజాక్, మాజీ ఉపసర్పంచ్ నర్సింహ, మందిరం మల్లేశ్, మైసయ్య, ఆనంద్, రవి, మహేశ్, లాలయ్య, యాదయ్య, మల్లయ్య, జంగయ్య, రామచంద్రయ్యగౌడ్, వెంకటయ్య, కొండల్, రాజు పాల్గొన్నారు.

కల్వకుర్తి మండలంలో..

కల్వకుర్తి, మే 10: కల్వకుర్తి మండలం జిల్లెళ్లలో శుక్రవారం మాజీ సర్పంచ్ జంగయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శోభ శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజు, పాండుగౌడ్, జంగయ్య గౌడ్, ఆంజనేయులు, కృష్ణయ్య, లక్ష్మయ్య, నరేశ్, శేఖర్‌గౌడ్, వినయ్, శ్రీరాములు పాల్గొన్నారు.

వంగూరు మండలంలో..

వంగూరు, మే 10 : మండలంలోని పోల్కంపల్లిలో కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు అంకు సురేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కారుగుర్తుకు ఓటేయాలంటూ ఇంటింటి ప్రచారం చేశారు. అలాగే మండలంలోని రంగాపూర్, కోనాపూర్, మిట్టసదగోడు తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రేణయ్యగౌడ్, నాయకులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, మే 10: మండలంలోని సాతాపూర్‌లో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పరమేశ్వర్, బీఆర్ఎస్ నాయకుడు వంశీగౌడ్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు పుల్లయ్య, చంద్రశేఖర్ గౌడ్, రాజు, లింగస్వామి, సురేశ్ పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, మే 10: మండల కేంద్రంతో పాటు ఆవంచ, కోడుపర్తి, గుమ్మకొండ, ఎదిరేపల్లి, మారేపల్లి, గొరిట తదితర గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్‌పీకి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆర్ఎస్‌పీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జోగు ప్రదీప్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, నాయకులు స్వామి, మోహన్ పాల్గొన్నారు.

కోడేరులో ప్రచారం చేస్తున్న రఘువర్ధన్‌రెడ్డి, నాయకులు

బిజినేపల్లి : ప్రచారం చేస్తున్న నాయకులు

కల్వకుర్తి : జిల్లెల్లలో ప్రచారం చేస్తున్న నాయకులు

వెల్దండలో ప్రచారం చేస్తున్న నాయకులు

మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు

- ఎంపీ పోతుగంటి రాములు

అచ్చంపేట రూరల్ : గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న ఎంపీ రాములు

అచ్చంపేటటౌన్/అచ్చంపేటరూరల్, మే 10: దేశంలోని అత్యధిక ప్రజానీకం ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు, కేంద్ర మంత్రి మురుగన్ అన్నారు. విజయసంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం అచ్చంపేట పట్టణంతోపాటు బొమ్మనపల్లి, ఐనోల్ గ్రామాల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ వారు పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ముప్పై ఏండ్లుగా రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా ప్రజలకు సేవలందించానని ఎంపీ రాములు అన్నారు. తనను ఆదరించినట్లే భరత్ ప్రసాద్‌ను ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్, కార్యవర్గ సభ్యుడు మంగ్యానాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, రూరల్ మండల అధ్యక్షుడు వరికుప్పల ఆంజనేయులు, పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు/కల్వకుర్తి రూరల్, మే 10: ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో శుక్రవారం బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా కల్వకుర్తి మండలంలోని సుద్దకల్‌లో బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్‌ను గెలిపించాలంటూ పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే ముకురాలలో గుండూరు ఎంపీటీసీ నర్సిరెడ్డి, గుండూరులో మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, కల్వకుర్తి పట్టణంలో శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మూలే భరత్ చంద్ర, మండలాధ్యక్షుడు పుల్లయ్య పాల్గొన్నారు.

ముగిసిన పోస్టల్ బ్యాలెట్

కల్వకుర్తిరూరల్, మే10: పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొననున్న ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. ఈ నెల 3 నుంచి 8 వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఉండగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రెండు రోజుల పాటు పొడగించడడంతో శుక్రవారం వరకు ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు.

'ఎన్నికలను బహిష్కరించొద్దు'

మాట్లాడుతున్న ఆర్డీవో మాధవి

బల్మూరు, మే 10 : ఎన్నికలను బహిష్కరించొద్దని ఆర్డీవో మాధవి మండలంలోని మైలారం, బల్మూరు గ్రామస్తులకు సూచించారు. మైలారంలో మైనింగ్ పనులు చేపట్టవద్దని, బల్మూరు, అనంతవరం గ్రామాల్లో రిజర్వాయర్లు నిర్మించొద్దని లేకుంటే పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తామని ఆయా గ్రామాల్లో పోస్టర్లు వేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆర్డీవో ఆయా గ్రామాల ప్రజలతో సమావేశమై ఓట్లు వేయకుంటే రైతులు, ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు. మైనింగ్, రిజర్వాయర్ అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఓట్లు వేస్తాం కాని మా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వాలని అధికారులను కోరారు. సమావేశంలో తాసీల్దార్ శైలేంద్ర కుమార్, ఎస్సై బాలరాజు, అధికారులు శివ, రాజు, చందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్‌పీని భారీ మెజార్టీతో గెలిపించాలి

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తాడూరులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తాడూరు, మే 10 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి ఆయన మండల కేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెసోళ్లు చెప్పిన మాయమాటలు నమ్మి ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని, కారుగుర్తుకు ఓటేసి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించి కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బాలగౌడ్, నాయకులు మశన్న, కృష్ణయ్య, బాలకృష్ణ, ప్రసాద్, తిరుపతిరెడ్డి, రమణ, లక్ష్మయ్య, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నాగర్‌కర్నూల్, మే 10: నాగర్‌కర్నూల్ మండలంలోని వనపట్ల గ్రామానికి చెందిన గడ్డి కుమార్ గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి శుక్రవారం గ్రామానికి చేరుకొని కుమార్ మృతదేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పెద్దకొత్తపల్లిలో ఫ్లాగ్ మార్చ్

పెద్దకొత్తపల్లి, మే 10: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం పోలీసులు పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ సజావుగా కొనసాగేందుకు రాజకీయ పార్టీ నాయకులు అధికారులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

తల్లిని మించిన దైవం లేదు

కల్వకుర్తి రూరల్, మే 10: ప్రపంచంలో తల్లిని మించిన దైవం లేదని ఉపాధ్యాయులు అన్నారు. శుక్రవారం కల్వకుర్తి మండలం తాండ్ర జెడ్పీహైస్కూల్‌లో హెచ్‌ఎం జహంగీర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంగ్లీష్ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా శుక్రవారం మాతృదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లులను ఘనంగా సత్కరించి, పాదాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తల్లి గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, BELLURI CHANDRA SHEKAR S/o BELLURI DEVAIAH, H.No.11-11/5/B2, Koilsagar Road, NTR Statue, Devarkadra (V) & (M), Mahabubnagar Dist. - 509204, My old name is BELURI CHANDRASEKAR S/o BELLURI DEVAIAH, I have changed my name as BELLURI CHANDRA SHEKAR S/o BELLURI DEVAIAH.

RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

పోలింగ్ సజావుగా కొనసాగిస్తాం

- రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్

సూచనలు చేస్తున్న రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, మే 10: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌కు వివరించారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల నిర్వహణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి అవసరమైన వసతులు కల్పించాలని, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, పోలింగ్ బృందాలకు పోలింగ్ సామగ్రి అందజేసి వాహనాల ద్వారా 12వ తేదీ సాయంత్రం వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. 13 వ తేదీ ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. పోలింగ్ ప్రారంభమైన అనంతరం ప్రతి 2 గంటలకోసారి పోలింగ్ శాతం వివరాల నివేదిక సమర్పించాలన్నారు. పోలింగ్‌కు 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుందని, లైసెన్స్ పీరియడ్‌లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలన్నారు. ఎన్నికల ప్రచార గడువు ముగిసిన తర్వాత ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని, నగదు మద్యం పంపిణీపై సీ-విజిల్, 1950 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

జాగ్రత్తగా విధులు నిర్వహించాలి

రిసీవింగ్ కేంద్రాల్లో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిసీవింగ్ కేంద్రంలో విధులు నిర్వహించే అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 13న ఎన్నికలు ముగిసిన అనంతరం నాగర్‌కర్నూల్ మార్కెట్ యార్డులో నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, వనపర్తి, గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలు, ఎన్నికల సామగ్రిని రిసీవింగ్ సెంటర్‌లో స్వీకరించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, ఏఆర్‌వోలు, అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాల్సిందేనని రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్ శుక్రవారం ప్రకటనలో సూచించారు. బల్క్ ఎస్ఎంఎస్‌లపై ఎన్నికల సంఘం నిషేధం విధించిందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనల ప్రకారం 48 గంటల వ్యవధిలో ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సందేశాలు ఇవ్వరాదన్నారు.

సామాజిక మాధ్యమాల్లో వచ్చే బల్క్ ఎస్ఎంఎస్‌లను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్‌లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ ఎవరైనా అభ్యంతకరమైన బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపినట్లయితే విచారణ జరిపి భారత శిక్ష స్మృతి(ఐపీసీ) ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకా రం బాధ్యులపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఎస్ఎంఎస్‌లకు అయ్యే ఖర్చులను కూడా పరిగణలోకి తీసుకోనున్నట్లు తెలిపారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురుపూజోత్సవాలు

అచ్చంపేటటౌన్, మే 10 : వీరబ్రహ్మేంద్రస్వామి 331వ ఆరాధన గురుపూజోత్సవాలు ఈనెల 17వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు ఉప్పునుంతల లింగాచారి తెలిపారు. పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనా గురుపూజోత్సవాల్లో భాగంగా ఈనెల 17వ తేదీన ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఉమాశంకర్, మాధవాచారి, కపిలవాయి మహేశ్ చారి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

తిమ్మాజిపేట, మే 10: మండలంలోని గుమ్మకొండ, మరికల్‌లోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఎంపీడీవో లక్ష్మిదేవి, మండల వ్యవసాయాధికారి కమల్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, ర్యాంపులు, టాయిలెట్లు, ఇతరవసతులను పరిశీలించారు. రెండు రోజుల్లో అన్ని వసతులను కల్పించాలని బీఎల్‌వోలు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

వేతనంతో కూడిన సెలవు

నాగర్‌కర్నూల్, మే 10: ఈనెల 13న పార్లమెంట్ పోలింగ్ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమల సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు ప్రకటించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈఅవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

ఎవరడ్డొచ్చినా ప్రాజెక్ట్ నిర్మిస్తాం : ఎమ్మెల్యే వంశీకృష్ణ

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

బల్మూరు, మే 10 : ఎందరు అడ్డుపడిన, ఎవరు ఎన్ని కుట్రలు చేసిన ఉమామహేశ్వర ప్రాజెక్ట్‌ను తప్పక నిర్మిస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో రైతుల కోసం రిజర్వాయర్ మంజూరు జరిగిందని, ప్రాజెక్ట్ రీడిజైన్ కోసం సీఎం రేవంత్ రెడ్డికి పంపించామన్నారు. నార్లపూర్ నుంచి రిజర్వాయర్‌కు నీటిని తీసుకొచ్చి నింపుతామని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయితే అచ్చంపేట, పదర, అమ్రాబాద్, ఉప్పునుంతల మండలాలకు సాగునీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, రాజేందర్, శివగౌడ్, ఖదీర్, శ్రీనివాసులు, విష్ణు, రమేశ్, వెంకటయ్య, గణేశ్, మశన్న పాల్గొన్నారు.

ఘనంగా సిల్వర్‌జూబ్లీ వేడుకలు

సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వెల్దండ, మే 10: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ పాఠశాలలో 1995-99 వరకు చదివిన ఐదో తరగతి విద్యార్థులు శుక్రవారం సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు జైపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, లక్ష్మణ్‌నాయక్‌ను సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో సురేశ్, భరత్, యాదగిరి, రామకృష్ణ, మల్లేశ్, ఆనంద్, కొండల్, కొమురయ్య, కృష్ణ, ఇందిరా, మంజుల, విజయలక్ష్మి, జావిద్, రవూఫ్, శ్రీను, మల్లేశ్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

- 84 గ్రాముల బంగారం, 80 తులాల వెండి ఆభరణాలు, బైక్, రూ.1.5 లక్షల నగదు స్వాధీనం
- నిందితుడిపై ఇప్పటి వరకు 35 కేసులు నమోదు
- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, మే 10: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు చోట్ల చోరీలకు పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. శుక్రవారం సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడి వివరాలను వెల్లడించారు. ఈ నెల 4వ తేదీన తిమ్మాజిపేట మండలం గొరిటలో జరిగిన చోరీ ఘటనపై గురువారం జడ్చర్లలోని ఎర్రసత్యం కాలనీకి చెందిన బొంతల మూర్తిని పోలీసులు గురువారం అదుపులోకి తీసుకొని అతడి నుంచి 84 గ్రాముల బంగారం, 80 తులాల వెండి ఆభరణాలు, ఒక పల్సర్ బైక్ (టీఎస్ 07H Z 9833), రూ.1.50 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు ఉమ్మడి జిల్లాలోని షాద్‌నగర్, నాగర్‌కర్నూల్, బిజినేపల్లి, వనపర్తి, అమరచింత, కొత్తకోట, మహబూబ్‌నగర్, పెబ్బేర్, నారాయణపేట ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడ్డాడని, ఇప్పటికే 29 కేసుల్లో జైలుకు వెళ్లినట్లు తెలిపారు. నిందితుడు షాద్‌నగర్‌లో వాటర్‌ప్లాంట్‌లో పని చేసే సమయంలో పరిచయమైన మొండి కృష్ణ అనే వ్యక్తితో కలిసి 2013లోనే ఆరుచోట్ల దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లారన్నారు. జైలు నుంచి వచ్చాక ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పగటి పూట తిరుగుతూ తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి చోరీలకు పాల్పడుతున్నాడన్నారు. గతంలో ఇతడిపై పీడీయాక్టు నమోదైందన్నారు. గతేడాది అమరచింత పోలీస్‌స్టేషన్‌లో తాలీబ్, అరుణ్‌లతో కలిసి దొంగతనాలకు పాల్పడగా అకేసులో 20 23 ఆగస్టులో అరెస్టై జైలుకు వెళ్లిన మూర్తి ఈపాడు ఫిబ్రవరి 10న జైలు నుంచి బయటకు వచ్చి మళ్లి దొంగతనాలకు పాల్పడుతున్నాడన్నారు. ఇతడిపై మొత్తం 35 కేసులు నమోదయ్యాయన్నారు. ఇంకా విచారణ జరపాల్సి ఉందన్నారు. కేసును చేధించిన డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ కనకయ్య, తిమ్మాజిపేట, తాడూర్ ఎస్సైలను ఎస్పీ అభినందించి, ముగ్గురు కానిస్టేబుల్స్‌కు రివార్డులు అందజేశారు.

మంగనూరులో దారుణం

- భార్యను హత్యచేసి ఉరేసుకున్న భర్త

బిజినేపల్లి, మే 10 : కట్టుకున్నోడే భార్యను బండరాయికి కొట్టి చంపి ఆ తర్వాత ఆత్మహత్య చేసుకున్న సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం మేరకు బిజినేపల్లి మండలం మంగనూర్‌కు చెందిన వెంకటయ్య (44) రెండో భార్య తారకమ్మ(36) మధ్య గురువారం రాత్రి గొడవ జరిగింది. ఈ క్రమంలో భార్య తలను ఇంట్లో ఉన్న బండకు భర్త గట్టిగా మోదడంతో ఆమె మృతిచెందింది. దీంతో భయాందోళనకు గురైన వెంకటయ్య, గ్రామ సమీపంలోని చింతచెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా.. వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను నాగర్‌కర్నూల్ దవాఖానకు తరలించారు. వెంకటయ్య మొదటి భార్యకు ఇద్దరు, రెండో భార్య తారకమ్మకు ఇద్దరు సంతానం ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు.